జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 5, నవంబర్ 2025
www.prajajyothinews.com

ధారూర్ మండలంలో..

# భారీ వర్షం..పొంగిపొర్లిన వరద



వివరాలు 9లో..



# టిప్పర్ అతివేగమే..
# ప్రమాదానికి కారణం

- తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి
- బస్సు ప్రమాద ఘటన స్థలం పరిశీలన
- పీఎంఆర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన డిజిపి

చేవెళ్ల నవంబర్ 04(ప్రజా జ్యోతి): చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదానికి టిప్పర్ అతివేగమే ప్రమాదానికి కారణమని డీజీపీ శివధర్ వెల్లడించారు. ఓవర్ స్పీడ్, ఓవర్ కంకర లోడ్ తో రైట్ సైడ్ కు వెళ్లి ఆర్టీసీ బస్సును ఢీకొట్టాడని, దాదాపు 40 మీటర్లు లాక్కెళ్లడంతో ప్రమాద తీవ్రత పెరిగిందని తెలిపారు. మంగళవారం అడిషనల్ డీజీ మహేశ్ భగవత్, సీపీ అవినాశ్ మహంతితో కలిసి బస్సు టిప్పర్ ఢీకొన్న ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ... ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని, మలుపు ఉన్నా ప్రమాదం జరిగేంత లేదని చెప్పారు. బస్సులో రైట్ సైడ్ ఉన్నవాళ్లే ఎక్కువగా చనిపోయారని తెలిపారు. టిప్పర్ కండీషన్ ను మెకానిక్ ద్వారా చెక్ చేయిస్తున్నామని, టిప్పర్ ఓనర్ లక్ష్మణ్ నాయక్ కూడా ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. చేవెళ్ల ఏసీపీ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగుతోందని త్వరలోనే అన్ని విషయాలు బయటపడతాయని చెప్పారు. రోడ్డు ప్రమాదాలను ప్రభుత్వ సమస్య కోణంలో కాకుండా సమాజ బాధ్యత చూడాలని సూచించారు.

వివరాలు 3లో..

సంవత్సర కాలంగా కంటోన్మెంట్ లో..

# జరిగిన అభివృద్ధి ఎక్కడ

వివరాలు 4లో..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షులు మహేశ్వర్ రెడ్డితో బోర్డు మాజీ సభ్యులు

బోయినపల్లి ,నవంబర్ 4. (ప్రజా జ్యోతి): సంవత్సర కు పైగా కంటోన్మెంట్ ప్రాంతం లో వేల కోట్ల అభివృద్ధి పనులు ఎక్కడ జరిగాయో కాంగ్రెస్ ప్రభుత్వం చూపించాలని 9నెలలు కాదు 90నెలలైనా కాంగ్రెస్ అభివృద్ధి చేయదని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున విస్తృత ప్రచారం

- డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రి పొన్నం ప్రభాకర్ వి జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి,నవంబర్ 04 (ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవా రం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని యూసుఫగూడ నందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా ఏర్పాటు చేసిన మైనారిటీ సంఘాల



వివరాలు 2లో..

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున విస్తృత ప్రచారం

### - డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రి పొన్నం ప్రభాకర్ వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,నవంబర్ 04 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని యూసుఫగూడ నందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా ఏర్పాటు చేసిన మైనారిటీ సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క,మంత్రులు పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,ఏఐసీసీ సభ్యులు సంపత్ కుమార్,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్పొరేటర్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెద్దలు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,మైనారిటీ సోదరులు,లేబర్ సెల్ నాయకులు,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు,సోదరీమణులు,యువ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,సేవాదళ్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన ప్రజాప్రతినిధులు

### - బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మిద్దెల మల్లారెడ్డి



**శేరిలింగంపల్లి, నవంబర్ 04 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హఫీస్ పెట్ డివిజన్ పరిధిలోని మంజీరా రోడ్డులో గల స్ప్రింగ్ వ్యాల్యూ స్కూల్ ముందు గత రెండు రోజుల నుండి డ్రైనేజీ పొంగి రోడ్డుపైన కలుషితమైన నీరు వెళుతున్న కానీ కనీసం అధికారులను పట్టించుకోవడంలేదని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మిద్దెల మల్లారెడ్డి మండిపడ్డారు. ప్రజా ప్రతినిధులు ఒక్కసారి ఆలోచించండి ప్రజలారా నిరంతరం ప్రజల కోసం పోరాటం చేసే మీ మిద్దెల మల్లారెడ్డి ఇట్టి సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి దగ్గరుండి క్లియర్ చేయించి ప్రజలకు మురికి నీరు వలన ఎలాంటి విష జ్వరాలు రాకుండా కాపాడడం జరిగింది కావున ప్రజలారా మీకు దగ్గరుండి ఎల్లవేళలా సేవలను అందిస్తానని తెలియపరుస్తూ ఎక్కడ ఏ సమస్య ఉన్న నాకు ఫోన్ చేయగలరని మనవి చేసుకుంటున్నాను నా శేష జీవితాన్ని ప్రజల శ్రేయస్సు కొరకే అంకితం చేస్తానని మాట ఇస్తున్నాను ఎక్కడ ఏ సమస్య ఉన్న నాకు ఫోన్ చేయగలరని మరొకసారి ప్రజలకు మనవి చేసుకుంటున్నానుఎక్కడ ఏ సమస్య ఉన్న నాకు ఫోన్ చేయగలరని మరొకసారి ప్రజలకు మనవి చేసుకుంటున్నాను అని అన్నారు. మిద్దెల మల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షులు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సమస్యలపై నిరంతరం పోరాడుతానని ఆయన అన్నారు.

# ఉన్నతి శిక్ష పౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలల అభివృద్ధికి ప్రోత్సాహం

### - విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణ అలవర్చుకోవాలి
### - విద్యార్థులు కృషి,పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి
### - ఉన్నతి పౌండేషన్ చైర్మన్ ఎర్రం సుధాకర్ రెడ్డి



**తలకొండపల్లి నవంబర్04 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఉన్నతి పౌండేషన్ చైర్మన్ ఎర్రం సుధాకర్ రెడ్డి అన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలను ఉన్నతి పౌండేషన్ చైర్మన్ ఎర్రం సుధాకర్ రెడ్డి పౌండేషన్ సభ్యులతో కలిసి గతంలో పరిశీలించారు.పాఠశాల భవనాలు గతంలో వేసినా కలర్,రంగులు పూర్తిగా చెడిపోవడాన్ని,అలాగే విద్యార్థుల మౌలిక సదుపాయాల లోపాన్ని గమనించారు.వెంటనే స్పందించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఆరు బిల్డింగ్‌లకు కలర్,రుంగుల వేయించి విద్యార్థులకు వాటర్ ఫిల్టరు రిపేరు,స్పోర్ట్స్



మెటీరియల్‌లను ఉన్నతి పౌండేషన్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.అలాగే జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు 5బోర్డులు,టేబుల్స్,కూర్చిలు,రాక్ స్పోర్ట్స్ మెటీరియల్స్‌ను ఉన్నతి పౌండేషన్ ఆధ్వర్యంలో అందించారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మంగళవారం ఎర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉన్నతి పౌండేషన్ చైర్మన్ ఎర్రం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.పాఠశాలల మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ఉన్నతి పౌండేషన్ పని చేస్తుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులు కృషి పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.అనంతరం ఇరు పాఠశాలల యాజమాన్యంలు ఉన్నతి పౌండేషన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి,పౌండేషన్ సెక్రటరీ బండి రఘుపతిని శాలువాతో సత్కరించి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కేశవులు,ఉన్నతి ఫౌండేషన్ సభ్యులు శ్రీరామ్,రమేష్,నితిన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి,మాజీ సింగల్ విండో చైర్మన్,అంజయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీలు జి.శ్రీనివాసమూర్తి,ఎం. అంబాజీ,మాజీ ఉప సర్పంచ్ అజీజ్,మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్,నాయకులు అశోక్ బాబు,రాజు,విష్ణు,ఉపాధ్యాయులు శేఖర్,పరమేశ్,ఆదర్శ రావు,శ్రీదేవి,పూర్ణిమ,ఆసియా, నాగాజ్యోతి,బాలికల పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 04 (ప్రజాజ్యోతి)** రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి లో చోటుచేసుకుంది.హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సోమవారం సాయంత్రం 7:30 గంటల సమయంలో సుమారు 40నుండి 45 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి లక్ష్మారెడ్డిపాలెం లోని క్యాండర్ షైన్ స్కూల్ ఎదురుగా విజయవాడ జాతీయ రహదారి దాటుతున్న క్రమంలో ద్విచక్ర వాహనంపై వస్తున్న ఒక వ్యక్తి అతడిని బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాల పాలు కాగా అంబులెన్స్ లో అతడిని హయత్ నగర్ లోని నీలాద్రి హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగిందని ఆయన తెలిపారు.మృతుడి వివరాలు ఎవరికైనా తెలిస్తే 8712662286, లేదా 8712662640 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ఆయన తెలిపారు.కేసు నమోదు చేసుకుని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ పర్యవేక్షణలో దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# ఎమ్మార్వో సుచరితను కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**శామీర్ పేట్, నవంబర్ 04, (ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి నూతన ఎమ్మార్వో గా పదవీ బాధ్యతలు చేపట్టిన సుచరితను మంగళవారం మూడుచింతలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జాము రవి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ఎమ్మార్వోను కలిసి శాలువా తో సత్కరించారు. మండలంలో గల రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్వోను కోరినట్లు వారు తెలిపారు. ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నాగరాజు, నాయకులు వెంకట నరసింహారెడ్డి, మురళి గౌడ్, గిరి, వార్డు సభ్యులు వేణు గోపాల్ రావు, బూరుగు యాదగిరి,నాయకులు సదా శివ రెడ్డి, గంగిశెట్టి గణేష్ బాబు ,శ్రీశైలము, నర్సింలు , సర్వన్, బాబు, పాల్గొన్నారు.

# కేరళ యన్ ఏస్ ఏస్ జయంతిని జరుపుకుంటున్న టీ యన్ ఏస్ ఏస్



**కాప్రా జవహర్ నగర్ నవంబర్ 4 ( ప్రజా జ్యోతి)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కాప్రా సర్కిల్లోని సైనిక్ పురి స్పోర్ట్స్ ఆడిటోరియంలో తెలంగాణ నాయర్ సేవా సొసైటీ 2025 నవంబర్ 2 ఆదివారం ఉదయం 10 గంటల నుండి నాయర్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక దినోత్సవాన్ని సంతోషంగా జరుపుకోవడం జరిగిందని తెలియజేశారు. ప్రఖ్యాత ఆచార్య భరత కేసరి మన్నత్ పద్మనాభన్ 1914 అక్టోబర్ 31న నాయర్ సర్వీస్ సొసైటీని స్థాపించారని, హైదరాబాద్‌లో తెలంగాణ నాయర్ సేవా సొసైటీ మన్నం స్మారక ఉపన్యాసం , సభ్యులు , పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలతో జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు కన్నట్ సురేంద్రన్, ప్రధాన కార్యదర్శి ఎం కె. శశికుమార్ తెలిపారు. టి ఎన్ ఎస్ ఎస్ యొక్క 25 అనుబంధ కార యోగాల సభ్యులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని, పునరుత్పాదక రచయిత, సామాజిక కార్యకర్త మెథాల గోపాలన్ ముఖ్య అతిథిగా ఉండటానికి అంగీకరించారని తెలియజేయడం సంతోషకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, నాయర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళను దూషించిన వ్యక్తికి రిమాండ్

**బోయిన్ పల్లి, నవంబర్ 4. (ప్రజా జ్యోతి):** న్యూ బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మహిళ దూషణ ఘటనలో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు బోయినపల్లి ఎస్ఐ అవినాష్ బాబు తెలిపారు. న్యూ బోయినపల్లిలోని చిన్నతోకట్ట ప్రాంతానికి చెందిన ప్రియాంక ఇంటి గేటు ఎదుట నిలబడ్డ జయా నగర్‌కు చెందిన సోలమన్ గత నెల 13న అర్ధరాత్రి సమయంలో కొంతమంది స్థానికులతో కలిసి ఆమె భర్తతో వాగ్వాదం జరిపి, మహిళను అసభ్య పదజాలంతో దూషించాడు. ఈ ఘటనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, పోలీసులు సోలమన్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపర్చగా, 14వ ప్రత్యేక ఎంఎం కోర్టు న్యాయమూర్తి అతనికి మూడు రోజుల జ్యూడిషియల్ రిమాండ్ విధించారు.

## సికింద్రాబాద్‌లో ఐదు డివిజన్లలోటీఆర్‌పీ పార్టీ జెండా ఆవిష్కరణకు సిద్ధం



**సికింద్రాబాద్, నవంబర్ 4 ప్రజా జ్యోతి:** సికింద్రాబాద్ నియోజకవర్గంలో టీఆర్‌పీ పార్టీ కార్యకలాపాలు దూసుకెళ్తున్నాయి. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేములవాడ మదన్మోహన్ చారి ఆధ్వర్యంలో అడ్డగుట్ట ప్రాంతానికి చెందిన నాయకులు శ్రీను, మహేష్ గౌడ్, మురళి మర్యాదపూర్వకంగా మదన్మోహన్ చారిని కలసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ భవిష్యత్తు వ్యూహరచన, నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. అడ్డగుట్ట, సీతాఫలమండి, తార్నాక, మెట్టుగూడ, బౌద్ధ నగర్ డివిజన్ లలో పార్టీ విస్తరణ పై ప్రత్యేక దృష్టి పెట్టబోతున్నామని ప్రకటించారు .మదన్మోహన్ చారి మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలోని ఐదు డివిజన్లలో త్వరలోనే టీఆర్‌పీ పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించనున్నాము అని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడం, ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం మా ప్రాధాన్యత. పార్టీ శక్తి ప్రజల్లోనుంచే ఉద్భవిస్తుంది. అందుకే ప్రతి బూత్ స్థాయిలో సుస్థిరమైన బృందాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం అని తెలిపారు. మదన్మోహన్ చారి వంటి చురుకైన నాయకుడు పార్టీకి దిశానిర్దేశం చేయడం గర్వకారణం ఉంది అని మహేష్ గౌడ్ తెలిపారు . ఆయన నాయకత్వంలో టీఆర్‌పీ పార్టీ ప్రజల్లో మరింత బలంగా ఎదుగుతుందనే నమ్మకం ఉందిని అన్నారు.

## గ్రామ పంచాయతీకి ప్రింటర్ వితరణ




**చేవెళ్ల నవంబర్ 04(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో హజ్రత్ మఖ్దూమ్ బియబాని దర్గా నిర్వాహకులు మహమ్మద్ హైమదుల్లా మంగళవారం ఆలూరు గ్రామ పంచాయతీకి కలర్ ప్రింటర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కసిరే వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ కరోబార్ నరేష్,రాజేష్ పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### - ఆమనగల్ జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప



**తలకొండపల్లి నవంబర్04 (ప్రజాజ్యోతి):** పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఈ నెల 15న ఆమనగల్ కోర్టులో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్ జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప కోరారు .జాతీయ మెగా లోక్ అదా లత్‌ను విజయవంతం చేయడంకై తీసుకోవాల్సిన చర్యలు గురించి పోలీస్ అధికారులుతో ఆమనగల్‌లోని కోర్ట్ భవనంలో మంగళవారం సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి కాటం స్వరూప మాట్లాడుతూ..జాతీయ మెగా లోక అదాలత్ ను సద్వినియోగం చేసుకొని కక్షి దారులతోపాటు,వాది ప్రతివాదులు తమ కేసులను రాజీపరచుకోవాలని కోరారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసమే ఈ నెల 15న శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ ఎర్పాటు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆమనగల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.జానకిరామ్,కడ్తాల్ ఇన్స్పెక్టర్ గంగాధర్,ఆమనగల్ ఎస్ఐ వెంకటేష్,తలకొండపల్లి ఎస్ఐ ఏ.శ్రీకాంత్,మాడుగుల ఎస్ఐ రాఘవేందర్,కోర్టు సిబ్బంది మరియు కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# టిప్పర్ అతివేగమే ప్రమాదానికి కారణం

- తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి
- బస్సు ప్రమాద ఘటన స్థలం పరిశీలన
- పీఎంఆర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన డిజిపి







**చేవెళ్ల నవంబర్ 04(ప్రజా జ్యోతి):**చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదానికి టిప్పర్ అతివేగమే ప్రమాదానికి కారణమని డీజీపీ శివధర్ వెల్లడించారు. ఓవర్ స్పీడ్, ఓవర్ కంకర లోడ్ తో రైట్ సైడ్ కు వెళ్లి ఆర్టీసీ బస్సును ఢీకొట్టాడని, దాదాపు 40 మీటర్లు లాక్కెళ్లడంతో ప్రమాద తీవ్రత పెరిగిందని తెలిపారు. మంగళవారం అడిషనల్ డీజీ మహేశ్ భగవత్, సీపీ అవినాశ్ మహంతితో కలిసి బస్సు టిప్పర్ ఢీకొన్న ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ... ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని, మలుపు ఉన్నా ప్రమాదం జరిగేంత లేదని చెప్పారు. బస్సులో రైట్ సైడ్ ఉన్నవాళ్లే ఎక్కువగా చనిపోయారని తెలిపారు. టిప్పర్ కండీషన్ ను మెకానిక్ ద్వారా చెక్ చేయిస్తున్నామని, టిప్పర్ ఓనర్ లక్ష్మణ్ నాయక్ కూడా ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. చేవెళ్ల ఏసీపీ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగుతోందని త్వరలోనే అన్ని విషయాలు బయటపడతాయని చెప్పారు. రోడ్డు ప్రమాదాలను ప్రభుత్వ సమస్య కోణంలో కాకుండా సమాజ బాధ్యత చూడాలని సూచించారు.

**డిఫెన్స్ డ్రైవింగ్ పాటించాలి**

రోడ్డు ప్రమాదాలు పెద్ద సమస్యగా మారుతున్నాయని, చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే డ్రైవర్లు డిఫెన్స్ డ్రైవింగ్ పాటించాలని, రోడ్డు కండిషన్ అంచనా వేసి డ్రైవ్ చేయాలని కోరారు. రోడ్డు సేఫ్టీకి సంబంధించి వచ్చే నెల నుంచి పెద్ద ఎత్తున కార్యక్రమాలు తీసుకుంటున్నామని ప్రకటించారు. స్కూల్స్, కాలేజీలు, కార్పొరేట్ సంస్థలను భాగస్వామ్యం చేసి ముందుకెళ్తామని చెప్పారు. పోలీస్, ఆర్ అండ్ బీతో పాటు అన్ని శాఖలు, సంస్థలు బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

**చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ ను పరామర్శించిన డీజీపీ, సిపి**

బస్సు ప్రమాద ఘటనలో సహాయక చర్యల్లో గాయపడి చికిత్స పొందుతున్న చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ ను డిజిపి పరామర్శించారు. ఈ తర్వాత పట్నం మహేందర్ రెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 13 మందిని పరామర్శించి ప్రమాద ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ పోలీసులు పాల్గొన్నారు.

# న్యూ బోయినపల్లి భోళా శంకర్ ఆలయంలో లక్ష దీపోత్సవం.

**జంపన ప్రతాప్ ప్రత్యేక పూజల్లో పాల్గొని దీపాలు వెలిగింపు.**
**భక్తిశ్రద్ధలతో కార్తీక మాసం వేడుకలు.**





**బోయినపల్లి, నవంబర్ 4 (ప్రజాజ్యోతి):** కార్తీక మాసం పురస్కరించుకొని కంటోన్మెంట్ పరిధిలోని ప్రసిద్ధ న్యూ బోయినపల్లి పెద్దతోకట్ట భోళా శంకర్ ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణంలో లక్ష దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై శ్రీ భోళా శంకరుడికి ప్రత్యేక పూజలు చేసి దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కార్తీక మాసం ఎంతో పవిత్రమైనది. ఈ నెలలో భక్తిశ్రద్ధలతో శివారాధన చేస్తే కోరికలు నెరవేరతాయి. లక్ష దీపాలు వెలిగించడం ద్వారా సమాజంలో శాంతి, సౌఖ్యం నెలకొంటాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాయల్ కుమార్, కిషన్, శ్రీనివాస్, ఆలయ అర్చకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజ్‌కి చెందిన విద్యార్థి ఇంటి లో డ్రగ్స్

**సికింద్రాబాద్, నవంబర్ 4 (ప్రజా జ్యోతి) :** మెడికల్ కాలేజ్‌కు చెందిన పీజీ విద్యార్థి డ్రగ్స్ రాకెట్ నడిపిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఎక్సైజ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు పక్కా సమాచారంతో దాడి చేసి భారీ ఎత్తున మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పూర్తి వివరాల ప్రకారం ముషీరాబాద్‌లో అద్దెకు ఉంటున్న జాన్‌పాల్ అనే గాంధీ మెడికల్ కాలేజ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థి, తన ఇంటినే డ్రగ్స్ విక్రయ కేంద్రంగా మార్చుకున్నాడు. అతను స్నేహితులతో కలిసి డ్రగ్స్ వ్యాపారం సాగిస్తున్నట్లు సమాచారం అందడంతో ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు దాడి నిర్వహించారు. ఈ తనిఖీల్లో 15 గ్రాముల ఎల్ ఎస్ డి బ్లాట్‌లు, 1.32 గ్రాముల కొకైన్, అలాగే ఎండీఎంఏ, ఓజీ కుష్, హాష్ ఆయిల్ వంటి నిషేధిత మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్స్ విలువ సుమారు రూ. 3 లక్షలుగా ఉంటుంది అని అంచనా వేశారు . ఈ డ్రగ్స్ రాకెట్ లో పోలీసుల వివరాల ప్రకారం ప్రమోద్, సందీప్, శరత్ అనే ముగ్గురు వ్యక్తులు ఢిల్లీ, బెంగళూరు ప్రాంతాల నుంచి డ్రగ్స్ తెప్పించి జాన్‌పాల్ ఇంట్లో ఉంచారు. ఈ డ్రగ్స్ ను అమ్మకాలకు నిరాకరించడం తో జాన్‌పాల్ కు ఉచితంగా డ్రగ్స్ ఇస్తుండటంతో అతడే మత్తు పదార్థాలకు బానిస అయ్యాడని తెలిపారు. జాన్‌పాల్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా, పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందని ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ అధికారులు వెల్లడించారు. గాంధీ మెడికల్ విద్యార్థి డ్రగ్స్ రాకెట్ నడిపిన విషయం నగరంలో తీవ్ర సంచలనం రేపింది.



# నాణ్యత ప్రమాణాలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలి

- ఎంపీడీవో రాధా రాణి
- మరుగుదొడ్డి, ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలి
- 362 లబ్ధిదారుల్లో 80 మందికి స్లాబ్ లెవెల్ బిల్లులు
- మిగతా వారందరికీ బేస్మెంట్ లెవెల్ బిల్లులు మంజూరు



**యాచారం, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లోటుపాట్లకు తావివ్వకుండా నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఎంపీడీవో రాధారాణి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మల్కీజుగుడలో వివిధ స్థాయిల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని అధికారులతో కలిసి పరిశీలించారు. ఇండ్ల నిర్మాణ ప్రక్రియను లబ్ధిదారులంతా మరింత వేగవంతం చేయాలన్నారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. లబ్ధిదారులంతా ఇళ్ల నిర్మాణంలో భాగంగా ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరయ్యే వ్యక్తిగత సామాజిక మరుగుదొడ్డి, ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ రెండు కూడా రూ. 5 లక్షల బిల్లులోనికే వర్తిస్తాయని చెప్పారు. ఇంకుడు గుంతల నిర్మాణంతో లబ్ధిదారులకు మరింత మేలు చేకూరనున్నట్లు చెప్పారు. ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మించుకోవాలని లేని క్రమంలో వచ్చే బిల్లులో నుంచి బిల్లుల మినహాయింపు జరగనున్నట్లు చెప్పారు. మొదటి దఫాలో 362 మందికి ఇండ్లు మంజూరయ్యాయని వాటిలో 80 మంది వరకు స్లాబ్ లెవల్ బిల్లులు వచ్చాయని చెప్పారు. మిగిలిన వారందరికీ బేస్మెంట్ లెవెల్ బిల్లులు వచ్చాయన్నారు. రెండవ దఫాలో 50 మందికి ఇళ్ళు మంజూరు కానున్నాయని మరో 200 ఇళ్ళు ప్రతిపాదనలకు పంపామని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఇంజనీరు శివ శంకర్ రెడ్డి ఇతరులున్నారు.

## డెయిరీ ఫార్మ్ రోడ్ లో గుంతలు పూడ్చే పనులను పర్యవేక్షిస్తున్న ఏసిపి శంకర్ రాజు





**బోయిన్ పల్లి, నవంబర్ 4 (ప్రజాజ్యోతి):** బోయిన్ పల్లి పరిధిలోని డెయిరీ ఫార్మ్ రోడ్ నుండి సుచిత్ర వైపు, పిలర్ నంబర్ 32 సమీపంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్డు తీవ్రంగా దెబ్బతింది. దీనివల్ల ప్రయాణికులు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. కంటోన్మెంట్,జిహెచ్ఎంసి అధికారులు స్పందించకపోవడంతో, ట్రాఫిక్ శాఖ ఆధ్వర్యంలో ప్రైవేట్ ఏజెన్సీల సహకారంతో మంగళవారం రోడ్డు గుంతలను కాంక్రీట్ రీడీమిక్స్‌తో పూడ్చే పనులు చేపట్టారు. ఈ చర్యల ఫలితంగా సంబంధిత ప్రాంతంలో వాహనాల రాకపోకలు సజావుగా సాగుతున్నాయి అని ఏసిపి శంకర్ రాజ్ తెలిపారు.

# సంవత్సర కాలంగా కంటోన్మెంట్ లో జరిగిన అభివృద్ధి ఎక్కడ

### విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షులు మహేశ్వర్ రెడ్డితో బోర్డు మాజీ సభ్యులు



**బోయినపల్లి ,నవంబర్ 4. (ప్రజా జ్యోతి):** సంవత్సర కు పైగా కంటోన్మెంట్ ప్రాంతంలో వేల కోట్ల అభివృద్ధి పనులు ఎక్కడ జరిగాయో కాంగ్రెస్ ప్రభుత్వం చూపించాలని 9నెలలు కాదు 90నెలలైనా కాంగ్రెస్ అభివృద్ధి చేయదని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ నేపథ్యం లో మంగళవారం ఆయన నివాసంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ బిఆర్ఎస్ సభ్యులు పాండుయాదవ్ , నళిని కిరణ్ , అనిత , శ్యామ్ కుమార్ లోకనాథం ల తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం లో ఎక్కడ ఎన్నికలు వచ్చినా చాలు కాంగ్రెస్ కు ఓడిపోతామనే భయం పట్టుకుందని అన్నారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి 4వేల కోట్లు నిధులు తెచ్చామని చెప్పడం ఆస్యాస్పదమని,అన్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అంటే తమకు గౌరవం అని అయన కష్టనష్టాలకు ఓర్చుకుని ఎమ్యెల్యే అయ్యాడు అలాటి వ్యక్తి సైతం కోట్ల నిధులు కంటోన్మెంట్ కు తీసుకొచ్చామని అనడం విడ్డురంగా ఉందని,ఆ నిధులతో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కంటోన్మెంట్లో ప్రారంభాలు తప్ప పథకాల అమలు,అభివృద్ధి జరగడంలేదని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా పాడైపోయిన రోడ్లు,అసౌకర్యంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ,మంచినీటి సరఫరా లేదని,వీదిలైట్ ల సమస్య లాంటి అనేక సమస్యలతో నియోజకవర్గ ప్రజలు ఎన్నో అవస్థలు పడుతున్నారని అన్నారు. ఉప ఎన్నికలు వచ్చాయని కంటోన్మెంట్ నియోజకవర్గానికి వేల కోట్లు తీసుకొచ్చామని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టడం కాంగ్రెస్ నాయకులకే సాధ్యమవుతుందని అన్నారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందేందుకు పని చేయాలని ముఖ్యమంత్రి ఒత్తిడి కంటోన్మెంట్ ఎమ్మెల్యే పై ఉందని,అసలు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే తనకు కేటాయించే 2కోట్ల నిధులు తప్ప ఎక్కడి నుండి అయినా నిధులు తీసుకు వచ్చారా రుజువు చేయాలని ప్రశ్నించారు. ఎలివేటెడ్ కారిడార్ 2017లోనే గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కారిడార్ నిర్మాణాలకు 2వేల కోట్లు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. ఈ నిధుల నుండి బాధితులకు700 కోట్లు పరిహారం అంద చేయాలని ఆదేశాలు జారీ చేశారని,ఆనాడు బిజెపి ప్రభుత్వం రక్షణ శాఖకు ఇవ్వాల్సిన భూములను కక్షగట్టి ఇవ్వకపోవడం వల్లనే ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు ఆలస్యం అయ్యాయని, నగరంలో ఎస్ ఆర్ డి ఆద్వర్యంలో ఉన్న సుమారు 25నుండి 30వరకు ప్రాజెక్టులు పూర్తి అయ్యాయని,మరి నార్త్ జోన్ లో ఎందుకు కారిడార్ నిర్మాణం పనులు ఆలస్యం అయ్యాయని అన్నారు. బోర్డు పరిధిలోని రక్షణశాఖ భూములు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంటాయని మరి అప్పుడు ఎందుకు నిర్మాణ పనులు చేపట్టలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్,బిజెపి లు పొత్తుతోనే అధికారంలోకి వచ్చాయని అందుకే ఎలివేటెడ్ కారిడార్ కొన్ని నిర్మాణ పనులను మాత్రమే ప్రారంభించి తామే అభివృద్ధి చేసుకుంటున్నామని గొప్పలు చెప్పుకోవడం సరికాదని అన్నారు. 4వేల కోట్ల నిధులు తెచ్చామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ కు ఆ విషయంలో 12నెలల వరకు కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయం గుర్తు చేశారు.. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నిజాలు మాట్లాడి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బోర్డు మాజి సభ్యులు పాండు యాదవ్,లోక్ నాథ్,శ్యామ్ కుమార్,నళిని కిరణ్,అనిత,నాయకులు ప్రశాంత్ కుమార్,రాజిరెడ్డి,సాయి కిరణ్, లతోపాటు పలువురు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తలకొండపల్లి నవంబర్04 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామానికి చెందిన నాయికంటి హనుమంతు ఇటీవల మరణించారు. గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ వారికి తక్షణ సహాయకంగా రూ. 3వేల రూపాయలు అలాగే సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శతాబ్ది టౌన్‌షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి రూ. 4వేలు రూపాయలు మరియు పడకల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ జిల్లెల్ల శ్రీశైలం యాదవ్ రూ. 3వేల రూపాయలు మొత్తం రూ. 10వేల రూపాయలు మృతుని భార్యకు మంగళవారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశైలం యాదవ్,మాజీ ఎంపీటీసీ జోగు రమేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు జోగు రామచంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు బురిగల్ల నరసింహ,బండగల్ల రామస్వామి,బండగల్ల చందు,బండగల్ల రమేష్,బండగల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు పరామర్శల వెల్లువ.





**బోయిన్ పల్లి, నవంబర్ 4. (ప్రజాజ్యోతి):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు వృద్ధాప్య సమస్యలతో ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం హైద్రాబాద్ కొండాపూర్‌లోని హరీష్ రావు నివాసానికి పలువురు నేతలు వెళ్లి పరామర్శిం చారు .కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వైద్య పరిక రాల సంస్థ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ సభ్యురాళ్లు అనిత ప్రభాకర్, నళిని కిరణ, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, ప్యారా సాని శ్యామ్ కుమార్ లు హరీష్ రావును పరామర్శించి సాంత్వన తెలిపారు. ఈ సందర్భంగా వార్డ్%-%7 బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు యశ్వంత్ కుమార్, బీసీ విభాగం ఉపాధ్యక్షుడు ఉమేష్, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిని కలిసిన గుజ్జుల మహేష్



**తలకొండపల్లి నవంబర్04 (ప్రజాజ్యోతి):** సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి మరియు ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని మంగళవారం తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న బిసి రిజర్వేషన్ తదితర అంశాలపై ఆయనతో చర్చించినట్లు గుజ్జుల మహేష్ పేర్కొన్నారు.

## రంగారెడ్డి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి జన్నాల పద్మావతికి ఘనంగా సన్మానం

**ప్రభుత్వం దళితులకు సబ్సిడీతో కూడిన లోన్ మంజూరు చేయాలి**

**ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు**



**మొయినాబాద్ :నవంబర్ 4 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ ప్రాంతంలో ఉన్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జన్నాల పద్మావతిని మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎస్సీ కార్పొరేషన్ పనిచేస్తుందని దళితులకు ప్రభుత్వం సబ్సిడీతో కోడిన లోన్ ఇచ్చి దళితుల అభివృద్ధికి ఆర్థికంగా ఎదిగే విధంగా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో సినియర్ పాత్రికేయులు అలమనేటి గోపాల్, జగదీష్ నేత, చీమల సురేందర్ పాల్గొన్నారు,

## విలువలపై అవగాహన కల్పించండి

**చంచల్‌గూడ జైలు ఎస్పీ శివకుమార్ గౌడ్**




మంచి సమాజం కోసం యువతకు హక్కులపై, విలువలపై అవగాహన కల్పించాలని చంచల్‌గూడ జైలు ఎస్పీ శివకుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం యూత్ పర్ యాంటీ కరప్షన్ బృందం చంచల్‌గూడ జైలులో శివకుమార్‌గౌడ్‌ను కలిశారు. ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా నీతి, నిజాయతీపై, విలువలపై అవగాహన కల్పించాలన్నారు. అందుకు గ్రామస్థాయి పాఠశాల, కళాశాల నుంచి విద్యార్థులకు సదస్సులు నిర్వహించాలన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర పల్నాటి సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, కొన్నె దేవేందర్, గీతానంద్, కొమటి రమేశ్‌బాబు, కొక్కుల ప్రశాంత్, ముందడుగు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాద ఘటన విచారకరం

**- హైవే రోడ్డు పనుల బాధ్యత నేనే తీసుకుంటా**

**- ఎన్జీటీలో కేసు కారణంగానే రోడ్డు పనులు ఆలస్యం**

**- నాపై కొన్ని ఆన్ లైన్ పత్రికలు తప్పుడు ప్రచారం సరికాదు**

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**



**చేవెళ్ల, నవంబర్ 04(ప్రజా జ్యోతి):** మీర్జాగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 19 మంది చనిపోవడం విచారకరమని బస్సు ప్రమాద ఘటన తనను ఎంతో కలిచి వేసిందని మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. మంగళవారం చేవెళ్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ...ఎన్జీటీలో కేసు కారణంగానే బీజాపూర్ హైవే పనుల్లో ఆలస్యం జరిగిందని పేర్కొన్నారు. 2005లో ఆలూరులో ఉపాధి హామీ పనుల ప్రారంభానికి అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ వచ్చినపపుడు అప్పటి సీఎం వైఎస్సార్ ఈ హైవే గురించి ప్రపోజల్ పెట్టారని గుర్తు చేశారు. తర్వాత 2011 నవంబర్ లో కిరణ్ కుమార్ సీఎంగా ఉన్నప్పుడు అప్పటి కేంద్ర ట్రాన్స్ పోర్టు మినిస్టర్కుప్రపోజల్ పెట్టారని, ఆ తర్వాత కేంద్ర మంత్రిగా ఉన్న జైపాల్ రెడ్డి కూడా కృషి చేశారన్నారు. గత ప్రభుత్వంలో మంజూరు వచ్చిన తర్వాత మన్నెగూడ నుంచి బీజాపూర్ వరకు రోడ్డు పనులు పూర్తి అయేయని కానీ ఎన్జీటీలో పర్యావరణ వేత్తలు కేసు వేయడంతో అప్పాజంక్షన్ నుంచి మన్నెగూడ వరకు 46 కిలోమీటర్ల మేర పనులు ఆగిపోయాయని తెలిపారు. పలు మార్లు పర్యావరణ ప్రేమికులతో స్పెషల్ సెక్రటరీ శ్రీనివాసరాజు తో కలిసి నేను, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిలు పలుమార్లు సమావేశం నిర్వహించి పర్యావరణ ప్రేమికులతో చర్చించి స్టే వికెట్ చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో అక్టోబర్ 31న పనులు కూడా ప్రారంభించామని, అంతలోనే ప్రమాదం జరగడం బాధాకరమన్నారు. అయితే కొన్ని ఆన్ లైన్ పత్రికలు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఇలాంటి సందర్భాల్లో మానవత్వంతో వ్యవహరించాలని హితవు పలికారు. ఈ రోడ్డుపై వారంలో ఇద్దరు ముగ్గురు చనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయని.. సాధ్యమైనంత త్వరలో పనులు పూర్తి చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. అప్పా జంక్షన్ నుంచి చిట్టెం పల్లి వరకు రోడ్డు పనులు పూర్తి చేసే బాధ్యత తానే తీసుకుంటున్నట్లు ప్రకటించారు. అక్కడి నుంచి మన్నెగూడ వరకు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చూసుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బూర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన డాన్స్ స్టూడియో వ్యక్తిపై కేసు నమోదు

**బోయినపల్లి. నవంబర్ 4. (ప్రజా జ్యోతి):** బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగేళ్ల చిన్నారి బాలికపై లైంగిక వేదుంపులకు పాల్పడిన డాన్స్ స్టూడియో వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు నార్త్ జోన్ డిసిపి సాధనా రష్మి పెరుమాల్ తెలిపారు. డిసిపి తెలిపిన వివరాల ప్రకారం ఓల్డ్ బోయిన్ పల్లిలో సుబ్బు డాన్స్ స్టూడియో నిర్వాహకుడు జ్ఞానేశ్వర్ నాలుగేళ్ల చిన్నారితో అసభ్యంగా ప్రవర్తించాడని,గత 2నెలలుగా అతని వద్ద డ్యాన్స్ నేర్చుకునేందుకు వస్తున్న బాలిక పట్ల స్టూడియోలో ఎవరు లేనప్పుడు అసభ్యంగా ప్రవర్తించాడని తెలిపారు. కాగా కొన్నాళ్లుగా డాన్స్ స్కూల్ కు వెళ్ళ నని మారం చేస్తున్న ఆ చిన్నారిని తల్లిదండ్రులు ప్రశ్నించగా అసలు విషయం బయటకు వచ్చిందని,గత రోజులుగా జ్ఞానేశ్వర్ స్టూడియోలో బాలికను లైంగిక వేధింపులకు గురిచేయడంతో పాటు అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు తల్లిదండ్రులకు చెప్పడంతో వెంటనే వారు బోయినపల్లి ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోక్సో చట్టం ప్రకారం బోయినపల్లి పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి,స్టూడియోను మూసేసినట్లు తెలిపారు. పాఠశాలలోనే చిన్నారులకు మంచి,చెడు స్పర్శలపై అవగాహన కల్పించాలని ఇలాంటి డ్యాన్స్ స్టూడియోలకు పంపే ముందు చిన్నారుల తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిసిపి తల్లిదండ్రులకు సూచించారు.

# మహిళలకు స్వయం ఉపాధి కల్పన ఆర్థిక స్వాలంబనే ధ్యేయం

**-పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**-మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటుంది**

**- ముఖ్యమంత్ర రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి**





**శేరిలింగంపల్లి,నవంబర్ 04 (ప్రజాజ్యోతి):** మైనారిటీ మహిళ సోదరీమణులకు ఉచితంగా 200 మంది లబ్దిదారులకు కుట్టు మిషన్లను పంపిణీ చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా కార్యక్రమంలో భాగంగా మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ద్వారా ఉచితంగా 200 మంది మైనారిటీ మహిళ సోదరీమణులకు కుట్టు మిషన్ల ను కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్,మంజుల రఘునాథ్ రెడ్డి,జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ నవీన్ కుమార్ రెడ్డి తో కలిసి 200 మంది లబ్దిదారులకు అందచేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా పథకం కింద మైనార్టీ సోదరీమణులకు ఉచితంగా 2 00 మందికి కుట్టు మిషన్లు అందచేయడం చాలా సంతోషకరమైన రోజు అని , పేద మహిళ ల జీవితాలలో వెలుగులు నింపిన రోజు అని,మహిళలు ఆర్థికంగా ఎదగడానికి గొప్ప అవకాశంను ప్రభుత్వం కలిపించింది అని, మహిళలు తమ స్వంత కాళ్ళ పై నిలబడి కుటుంబ పోషణ కు చేదోడు వాదోడుగా ఉండదుకు ఎంతగానో ఉపయోగపడతాయి అని ,ఆర్థికంగా ఎదగాలని మనసారా కోరుకుటుంన్నాను అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి అని,గొప్ప మనసున్న నేత అని, మహిళల సంక్షేమం కొరకు అనేక పథకాలు ప్రవేశపెట్టింది ఒక తెలంగాణ ప్రభుత్వమే అని, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలతో ప్రతి ఇంట్లో ఆడబిడ్డ పెండ్లికి భరోసా కల్పిస్తున్నారు .మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ కుట్టు మిషన్లు ఎంతగానో ఉపయోగపడతాయి అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. మహిళలను అన్ని రంగాల్లో ముందు నిలిచేలా చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం అని పిఏసి చైర్మన్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ రీజినల్ ఆఫీసర్ కులకర్ణి, ఏజీఎం పాసరి, షాజియా బేగం, నజియా బేగం మరియు మాజీ కౌన్సిలర్లు,మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### సిఐ నందీశ్వర్ రెడ్డి
### విద్యార్థులకు సైబర్ మోసాల పట్ల అవగాహన



**యాచారం, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):** విద్యార్థులంతా సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని సిఐ నందీశ్వర్ రెడ్డి చెప్పారు. మంగళవారం నందివనపర్తి జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు. లేని ఆశల్ని రేకెత్తించి ప్రజల్ని మభ్యపెడుతూ సైబర్ నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని ఈ క్రమంలో సైబర్ మోసాలు నిత్యం పెరిగిపోతున్నాయని అన్నారు. బ్యాంకు ఖాతాల్లో డబ్బులు కాజేసేందుకు గుర్తు తెలియని వ్యక్తులు ఎందరో పోన్లు, మెసేజ్లు చేస్తుంటారని నిర్ధారించుకున్నాకే అలాంటి వాటిపట్ల స్పందించాలన్నారు. సైబర్ మోసాలు విస్తృతమయ్యాయని ప్రధానంగా వృద్ధులు, మహిళలను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని చెప్పారు. ప్రధానంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. వీటికి అలవాటు పడి అర్ధాంతరంగా యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. సైబర్ మోసాలు, మాదకద్రవ్యాల వాడకం విద్యార్థుల దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అరుణాచలం చేరుకున్న అయ్యప్ప స్వాముల పాదయాత్ర

### - అన్నదాన ప్రభువు దేవులపల్లి సుధాకర్ రెడ్డి



**చేవెళ్ల నవంబర్ 04 (ప్రజా జ్యోతి):** శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో పలుగుట్ట ఆంజనేయస్వామి దేవస్థానం నుండి శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధి వరకు బయలుదేరిన అయ్యప్ప స్వాముల మహాపాదయాత్ర మంగళవారం పవిత్ర కార్తీకమాసంలో పవిత్రమైన పుణ్యక్షేత్రం అరుణాచలం చేరుకున్నారు. స్వాములు గిరి ప్రదక్షిణ చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వాములకు పలుకుట గ్రామానికి చెందిన దేవులపల్లి సుధాకర్ రెడ్డి స్వామి స్వాములకు భిక్ష కార్యక్రమం అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ.. పురుగులు అయినటువంటి సుధాకర్ రెడ్డి స్వామి మాకు ప్రతి సంవత్సరం పాదయాత్ర చేస్తున్న స్వాములకు ఎక్కడ ఉంటే అక్కడికి వచ్చి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. స్వాముల పాదయాత్ర కార్యక్రమాన్ని సుధాకర్ రెడ్డి స్వామి దగ్గర ఉండి ప్రోత్సహిస్తున్నారని వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సుధాకర్ రెడ్డి స్వామికి వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఊరెళ్ళా రాంప్రసాద్ స్వామి కందవాడ వెంకటేష్ గురు స్వామి మురళి గౌడ్ స్వామి నస్కల్ వెంకటేష్ గురు స్వామి నారాయణగూడ మల్లేష్ స్వామి కృష్ణ స్వామి వెంకటేశ్వర స్వామి మహేందర్ గౌడ్ స్వామి షాద్నగర్ శివ స్వామి రేగడి దోస వాడ సాయి స్వామి సుశాంత్ స్వామి వరప్రసాద్ స్వామి శివ స్వామి శ్రీశైలం స్వామి పెద్దమంగళారం శ్రీనివాస్ గౌడ్ స్వామి పామేనా శ్రీకాంత్ స్వామి చంద్రకాంత్ స్వామి శ్రీనివాస్ స్వామి విష్ణు స్వామి సీతారాంపూర్ రమేష్ స్వామి తలారం సుమన్ స్వామి ఇబ్రహీంపల్లి విజయ్ స్వామి తదితర స్వాములు పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వరుస రహదారి ప్రమాదాలు



### - ఓవర్ లోడ్ రవాణాపై అధికారుల చర్యలేవీ?
### - ఆర్టీసీ బస్సులకు ఫిట్నెస్, ఆక్యూపెన్సీ లిమిట్ వద్దా?
### - ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలంటే లెక్కేలేదు!
### - మృతుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి
### - ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివ శంకర్ మాదిగ

**చేవెళ్ల నవంబర్ 04 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం, మీర్జాపూర్ దగ్గర జరిగిన టిప్పర్, బస్సు దుర్ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివ శంకర్ మాదిగ వ్యక్తం చేశారు. మంగళ వారం చేవెళ్ల ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు ఊరెంట ప్రవీణ్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బ్యాతల శివశంకర్ మాదిగ మాట్లాడుతూ...వరుసగా జరుగుతున్న రహదారి ప్రమాదాలకు ప్రభుత్వ రవాణా వ్యవస్థ నిర్లక్ష్యమే కారణమని ఫైర్ అయ్యారు. అనేక సంవత్సరాలుగా రద్దీగా ఉండే రహదారి విస్తరణ చేపట్టక వరుస ప్రమాదాలు జరుగుతున్న గత, ప్రస్తుత ప్రభుత్వాలు ప్రస్తుత ఎమ్మెల్యేలు ఎంపీలు మాజీ మంత్రులు పట్టనట్లుగా వ్యవహరించడం శోచనీయమన్నారు. ఓవర్ లోడుతో వెళ్తున్న లారీలు, టిప్పర్లను రవాణా అధికారులు మామూళ్ల మాయలో పడి చూసి చూడనట్లుగా వదిలి వేయడం సామాన్యుల ప్రాణాలకు సంకటంగా మారిందని అన్నారు. ప్రభుత్వ ఉచిత హామీ వల్ల ఆర్టీసీ బస్సుల్లో వెళ్లే మహిళ ప్రయాణికుల సంఖ్య పెరగడం కారణంగాను, ఆర్టీసీ బస్సులకు ఫిట్నెస్ లేకపోవడం కారణంగాను, అధికారుల నిర్వహణ లోపం వల్ల బస్సుల్లో వరుస ప్రమాదాలు జరగడం బాధాకరం అన్నారు. నిన్నటి ఘటన 20 కుటుంబాలను చిన్నాభిన్నం చేసిందని, ఏమిస్తే ఆ కుటుంబాలకు న్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలు అంటే విలువే లేదని, ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని, వ్యవస్థలను గాడిలో పెట్టి ప్రజల ప్రాణాలను రక్షించాలని సూచించారు. అదే రోడ్డు విషయంలో నిర్లక్ష్యం వాయించడం రోడ్డు విస్తరణ చేయకుండా ఎమ్మెల్యేలు ఎంపీలు పట్టించుకోకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగింది కాబట్టి ప్రమాదానికి ప్రజా ప్రతినిధులు కారణం కాబట్టి ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాజీమంత్రి,పట్నం మహేందర్ రెడ్డి,ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, మృతుల కుటుంబ సభ్యులుకు ఒక్కొక్కరు ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించాలి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చేవెళ్ల గ్రామ అధ్యక్షులు కొజ్జంకి యాదయ్య, గుండాల అధ్యక్షుడు మల్లేష్, అల్లాడ అధ్యక్షుడు విజయ్ కుమార్, కందాడ అధ్యక్షుడు మహేందర్, గొల్లపల్లి అధ్యక్షుడు వెంకటేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొజ్జంకి ప్రసాద్, సత్యనారాయణ,మానయ్య శివ తదితరులు పాల్గొన్నారు

# స్టే సేఫ్ మహిళలకు సురక్షమైన భద్రత మన బాధ్యత



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** రాచకొండ మహిళా భద్రతా విభాగం, షి టీమ్ బృందాలు, రాచకొండ భద్రతా మండలితో సమన్వయంతో, చైర్మన్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. సుధీర్ బాబు ఐపీఎస్ నాయకత్వం మరియు మార్గదర్శకత్వంలో, 'స్టే సేఫ్' చొరవ కింద సరూర్నగర్ ప్రాంతంలోని పీజీ బాలికల హాస్టళ్లలో సమగ్ర ఆడిట్ నిర్వహించాయి. ఈ సౌకర్యాలలో నివసించే మహిళల భద్రత మరియు భద్రతను నిర్ధారించడానికి ఈ సమగ్ర వ్యాయామం చేపట్టబడింది. ఆహార పరిశుభ్రత, శిక్షణ పొందిన వాచ్మెన్ అగ్నిమాపక భద్రతా నిబంధనలకు కట్టుబడి ఉండటం, సీసీటీవీ కెమెరాల పని పరిస్థితి మరియు క్రియాత్మక ప్రథమ చికిత్స కిట్ లభ్యత వంటి అన్ని కీలకమైన భద్రత మరియు కార్యాచరణ పారామితులను బృందాలు నిశితంగా తనిఖీ చేశాయి. మహిళలకు సురక్షితమైన మరియు భద్రమైన వాతావరణాన్ని సృష్టించడంలో కౌన్సిల్ యొక్క నిబద్ధతను ఈ చురుకైన చర్య పునరుద్ఘాటిస్తుంది అని అన్నారు

# 24 గంటల్లో బేగంపేట్ పోలీసులు దోపిడీ గ్యాంగ్‌కి చెక్

### ఐదుగురు దొంగలు అరెస్ట్, ఒకరు పరార్






**సికింద్రాబాద్, నవంబర్ 4 (ప్రజా జ్యోతి):** బేగంపేట్ పోలీసులు కేవలం 24 గంటల్లోనే రెండు దోపిడీ కేసులను ఛేదించి ఐదుగురిని అరెస్ట్ చేశారు. ఆరుగురు సభ్యుల గ్యాంగ్ రాత్రివేళల్లో పాదచారులపై దాడులు చేసి డబ్బు, మొబైల్స్ దోచుకుంటుం డేది. నిందితులు వన్నం రాజేష్ (ఆటోడ్రైవర్), బోయ నరసింహ (గార్బేజ్ వర్కర్), బూర్వతి కార్తిక్, పర్షురామ్, ఒక సీసీఎల్ను అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు శివ పరారీలో ఉన్నాడు. వీరి వద్ద నుంచి ?5,500 నగదు, రెండు మొబైల్ ఫోన్లు, ఆటో (%ఋ13ఖణ%1633), కత్తి స్వాధీనం చేశారు. ఈ ఆపరేషన్ బేగంపేట్ ఏసీపీ గోపాల కృష్ణమూర్తి, ఇన్స్పెక్టర్ పి. సైదులు పర్యవేక్షణలో జరిగింది. రాత్రివేళల్లో ఒంటరిగా ప్రయాణించే వారు జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద కదలికలు గమనిస్తే వెంటనే 100 లేదా 112కి సమాచారం ఇవ్వాలని నార్త్ జోన్ డీసీపీ ఎస్. రష్మి పెరుమాళ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ మహా పూజ

### - ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి



**యాచారం, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి):** ఆధ్యాత్మిక భక్తి పరవశం సంతరించుకోగా మండల పరిధిలోని నక్క గుట్ట తండ వద్ద భక్తజన సందోహం నడుమ హనుమాన్ దీక్ష మద్దిమడుగు స్వాముల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ మహా పూజ కార్యక్రమం నిర్వహించారు. కఠినమైన నియమ నిష్టలను ఆచరిస్తూ దీక్షలు నిర్వహిస్తున్న స్వాముల దీక్షలతో సమాజానికి మేలు జరగాలని స్వాములంతా కోరారు. భక్తి భావంతో శాంతియుత సమాజం నెలకొంటుందని అన్నారు. ఈ ప్రాంతంలోని ప్రజలకు ఎల్లప్పుడూ శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని వారంతా కోరారు. అనంతరం పాల్గొన్న భక్తులకు ప్రజలకు తీర్థప్రసాదాలు అందజేశారు. నంది వనపర్తికి చెందిన స్వామి కొండూరి రామనాథం అన్నదానం చేశారు. కార్యక్రమంలో స్వాములు తిరుమలేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## రీత్ కళా సంగమ్ ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ 150వ జయంతి వేడుకలు వైభవంగా ప్రారంభం



**సికింద్రాబాద్, నవంబర్ 4 (ప్రజా జ్యోతి):** దేశ సమైక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రీత్ కళా సంగమ్ ఆధ్వర్యంలో, భారత ప్రభుత్వం సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సహకారంతో, రెండు రోజుల సాంస్కృతిక వేడుకలు రవీంద్రభారతిలో ప్రారంభమయ్యాయి. నృత్యాలు, సంగీత ప్రదర్శనలు, పుస్తకావిష్కరణలు, స్ఫూర్తిదాయక చర్చలతో ఈ వేడుకలు కొనసాగుతున్నాయి. తొలి రోజు టీఎంసీ అధ్యక్షుడు రాజ్‌శేఖర్, కళాకారిణి శివాని రెడ్డి, సీఈఓ అలీషియా జోసఫ్, నృత్యకారిణి డా. సుభశ్రీ పట్నాయక్ పాల్గొన్నారు. ముగింపు వేడుక నవంబర్ 5న జరుగుతుంది. సిరికొండ మాధుసూదనాచారి, నటుడు ప్రుధ్వీ రాజ్, రాగిణి, కమల్, జెమినీ సురేష్, అను ప్రసాద్ హెల్త్ అండ్ ఫిట్నెస్ మోటివేటర్ అండ్ ఇన్ఫ్లూరెన్సర్ తదితరులు హాజరవుతారు. సర్దార్ పటేల్ అవార్డు %–% 2025ను అనూ ప్రసాద్, డా. సుభశ్రీ పట్నాయక్, బాలాజీ కుమార్ దొడ్డా అందుకోనున్నారు. దేశవ్యాప్తంగా 300మంది కళాకారులు పాల్గొంటున్న ఈ వేడుకలు జాతీయ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయి అని తెలిపారు

## రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి

**లైసెన్‌లేకుండా డ్రైవింగ్ చేస్తే జరిమానాతో పాటు మూడు నెలల జైలు శిక్ష తప్పదు**

**- ట్రాఫిక్ ఎస్ఐ ప్రభాకర్**



**మొయినాబాద్: నవంబర్ 04 (ప్రజా జ్యోతి)** వాహనచోదకులు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ ప్రభాకర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని స్వామి నారాయణ గురుకుల్ పాఠశాల ముందు వాహనాల తనిఖీ నిర్వపి ాంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, రహదారిపై వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబందనలు పాటిచాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు డ్రైవింగ్ లైసెన్ తీసుకోవాలని కోరారు. లైసెన్ లేకుండా డ్రైవింగ్ చేస్తే జరిమానాతో పాటు మూడు నెలల జైలు తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు, కానిస్టేబుల్ యాదగిరి, ఇమ్రాన్ ఉన్నారు.

## కళ్ళు తిరిగి కారు అదుపుతప్పి డివైడర్ ఢీ

**- వృద్ధ దంపతులకు స్వల్పగాయాలు**





**బోయిన్ పల్లి, నవంబర్ 4 (ప్రజా జ్యోతి):** మారేడుపల్లి రహదారిపై మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధ దంపతులు స్వల్పంగా గాయపడ్డారు. మహేంద్ర హిల్స్‌కు చెందిన మారుతి, జయలక్ష్మి దంపతులు వైద్య పరీక్షల నిమిత్తం ఓ ప్రైవేటు ఆసుపత్రికి కారులో సికింద్రాబాద్‌కు బయలుదేరారు. అయితే ఆహారం తీసుకోకుండా ఇంటి నుండి రావడంతో కారు నడుపుతున్న మారుతికి చక్కెర తక్కువై కళ్ళు తిరిగాయి. బ్రేక్ వేయబోయి పొరపాటున ఎక్సిలేటర్ తొక్కడంతో కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ స్వల్ప గాయాలు కాగా, ట్రాఫిక్ పోలీసులు వెంటనే కారును రహదారి పక్కకు తరలించి దంపతులను సురక్షితంగా ఆసుపత్రికి తరలించారు. వాహనం నడుపుతుండగా కళ్ళు తిరగడంతో ఏమి చేయాలో అర్థం కాలేదు, అందుకే ప్రమాదం జరిగింది, అని మారుతి తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్ల మరమ్మత్తులు చేసిన గ్రామ యువకులు





**మొయినాబాద్: నవంబర్ 4 (ప్రజా జ్యోతి)** రోడ్డు బాగు చేయని పాలకులు గుంతల రోడ్లతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు ఎవరొచ్చి చేసేది ఏముంది మనమే బాగు చేసుకుందాం నడుము కట్టి రోడ్ ను బాగు చేస్తున్న యువత ఫామ్ హౌస్ నిర్వాహకులు రోడ్ పై మొరం పోసి మారమ్మత్తులు చేశారు, అదిగో రోడ్ మంజూరు అయింది ఇదిగో వస్తుంది రోడ్ పనులు తొందరగా మొదలు పెడుతారు అనే మాటలు ఏడాది నుంచి వింటున్న మాటలు రోడ్ అవుతాదని ఆశపడిన ఇరు గ్రామాల ప్రజలు రోడ్ పనులు కావని నిరాశ చెందారు, సురంగల్ గ్రామానికి చెందిన కొంత మంది యువత రోడ్ ద్వారా వెళ్లే కొన్ని ఫామ్ హౌస్ నిర్వాహకులతో కలిసి రోడ్ మరమ్మతులు చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని సురంగల్ గ్రామం నుంచి మొయినాబాద్ పరిధిలోని శ్రీరామ్ నగర్ గ్రామాల మధ్య ఉన్న రోడ్డు గుంతలు ఏర్పడి పూర్తిగా ధ్వంసం అయింది. పిటి రోడ్డు పూర్తిగా అద్వానంగా మారడంతో ఫీట్ లోతు గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. పంచాయతీరాజ్ శాఖలో ఉన్న రోడ్ ఆర్ అండ్ బి శాఖ పరిధిలోనికి ఇటీవలనే మార్చుతూ ఉత్తర్వులు కూడా వెలబడ్డాయి. కానీ ఇప్పటి వరకు రోడ్ పనులు జరగడం లేదు. గుంతల మాయంగా మారిన రోడ్ వలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే బురదమయంగా మారుతుంది. వాహనదారులు ఇబ్బందులు పడుతుంటే సరంగల్ గ్రామానికి చెందిన కొంత మంది యువకులు స్వచందంగా ముందుకొచ్చారు. ఫామ్ హౌస్ నిర్వాహకుల సహకారం కూడా తీసుకొని 2 కిలో మీటర్ల దూరం వరకు మొరం పోసి గుంతలు పూడ్చి మారమ్మత్తులు చేశారు. రోడ్ ను బాగు చేసిన యువకులను వాహనదారులు అభినందించారు,

# మృతుల కుటుంబాలకు 25లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్**

**- బీజాపూర్ హైవే పనులను వెంటనే ప్రారంభించాలి**

**- సిపిఐ పార్టీ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్**

**- హైవే పనులు ప్రారంభించాలని సిపిఎం చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన**




**చేవెళ్ల నవంబర్ 04(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో బస్సు ప్రమాద ఘటనలో 19 మంది మృతి చెందడం చాలా బాధాకరమని, సిపిఎం జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో సిపిఎం ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అప్ప జంక్షన్ నుండి మన్నెగూడ వరకు బిజెపి హైవే పనులను ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హైవేపై నిరసన ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ...నిన్న చేవెళ్ల మిర్జాగూడ గేట్ సమీపంలో ఆర్టీసీ బస్సు టిప్పర్ లారీ ఢీకొనగా బస్సులో ప్రయాణిస్తున్న 19 మంది ప్రయాణికులు మృతి చెందడం చాలా బాధాకరమని మృతుల కుటుంబ సభ్యులకు తమ ప్రగడ సానుభూతిని తెలిపారు. బస్సు ప్రమాద ఘటన అందరి హృదయాలను కలచివేసిందన్నారు. బీజాపూర్ జాతీయ రహదారిపై పడిన గుంతలను వెంటనే పూడ్చాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్జిటిలో పర్యావరణ వేత్తలు వేసిన కేసు వేకెట్ అయిందని ప్రభుత్వం ప్రకటించిందని ఇప్పుడైనా ప్రభుత్వం వెంటనే బీజాపూర్ హైవే నాలుగు లైన్ల రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రమాద ఘటనలో పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు ఉన్నారని వారి సంరక్షణ పూర్తి బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. మృతిచెందిన కుటుంబ సభ్యులకు ప్రభుత్వం 25 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం కొరకు 10 లక్షలు ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు స్పందించి అప్ప జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు నాలుగు లైన్ల రోడ్డు పనులు వెంటనే పూర్తి అయ్యేలా కృషి చేయాలి అన్నారు లేని పక్షంలో ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జగదీష్ ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగారీ అరుణ్ కుమార్, అధ్యక్షుడు శ్రీనివాస్ సిఐటియు ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షులు రమేష్ ప్రధాన కార్యదర్శి నవాజ్, కోశాధికారి శ్రీశైలం, ఉపాధ్యక్షులు వెంకట్రాములు, మహేందర్, ఊరిల్ల రాజు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ గౌరవార్థం నిర్వహించే సర్దార్‌ఏ150 ఏక్తా మార్చ్

**- రాజ్యసభ ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్**

**- సర్దార్‌ఏ150 ఏక్తా మార్చ్'కు జిల్లా స్థాయి పాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన డాక్టర్ లక్ష్మణ్**



**శేరిలింగంపల్లి,నవంబర్ 04 (ప్రజాజ్యోతి):** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 31 నుంచి నవంబర్ 25 వరకు నిర్వహించనున్న సర్దార్‌ఏ150 ఏక్తా మార్చ్'లో చురుకుగా పాల్గొనాలని యువతకు మంగళవారం రాజ్యసభ ఎంపీ డాక్టర్ కే. లక్ష్మణ్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ కవాడిగూడలోని సీజీఓ టవర్స్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పూర్వపు హైదరాబాద్ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేయడంలో సర్దార్ పటేల్ కీలక పాత్రను పోషించారన్నారు. హైదరాబాద్‌ను భారత్‌లో విలీనం చేయటం ద్వారా ఈ ప్రాంత సమైక్యత, సార్వభౌమత్వాన్ని పటేల్ సుస్థిరం చేశారని.. అరువల్ల తెలంగాణకు సర్దార్ పటేల్‌తో ఒక ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్నారు. కుల మత బేధం లేకుండా జాతీయ సమైక్యతను సాధించడంలో సర్దార్ పటేల్ నాయకత్వం కీలకపాత్ర పోషించింది అని డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తుంచుకోవడం,ఆయన ఆశయం సమైక్య భారత్ ను ముందుకు తీసుకెళ్లడం మనందరి సమష్టి కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ పాదయాత్రల ఉద్దేశాన్ని వివరించిన ఆయన.. తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించడం,యువతలో దేశభక్తిని నింపడం వీటి లక్ష్యమని రాజ్యసభ ఎంపీ అన్నారు. సమైక్యత, స్వదేశీ,మాదకద్రవ్యాలు లేని భారత్ వంటి ఆదర్శాలను యువత నిలబెట్టాలని, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు దోహదపడాలని ఆయన కోరారు. ఏక్తా మార్చ్‌కు సంబంధించిన జిల్లా స్థాయి పాదయాత్ర పోస్టర్‌ను కూడా డాక్టర్ లక్ష్మణ్ ఆవిష్కరించారు. ఈ పాత్రికేయ సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ మాధవి కొల్లి, సర్దార్‌ఏ150 ఏక్తా మార్చ్‌కు నామినేట్ అయిన సామల పవన్ రెడ్డి,ఎన్ఎస్ఎస్ జిల్లా యువజన అధికారి సైదా నాయక్, మై భారత్ హైదరాబాద్ జిల్లా యువజన అధికారి ఖుష్బు గుప్తా పాల్గొన్నారు

# అకాల మరణం చెందిన హెూం గార్డ్ సిహెచ్. శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాము

## - జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 04(ప్రజా జ్యోతి):** మంగళవారం జిల్లా పోలీస్ కార్యలయం లోని ఏంటి సెక్షన్ (మోటార్ ట్రాన్స్‌పోర్ట్ సెక్షన్) లో విధులు నిర్వహిస్తూ, అకాల మరణం చెందిన హెూం గార్డ్ అధికారి సిహెచ్. శ్రీనివాస్ కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పరామర్శించి, వారికి అండగా ఉంటామని పూర్తి భరోసా కల్పించారు. శ్రీనివాస్ హఠాత్తు మరణం తమను తీవ్రంగా కలచివేసిందని, ఇది పోలీస్ శాఖకు కూడా తీరని లోటు అని ఎస్పీ పేర్కొన్నారు. మృతుని మరణానికి సంబంధించి ఉన్న అనుమానాలు, ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని, శ్రీనివాస్ విధులు నిర్వహిస్తున్న ప్రాంతంలో కరెంట్ షాక్‌కు గురై మరణించారా లేదా మరేదైనా ఇతర కారణంతో మృతి చెందారా అనే విషయంపై దర్యాప్తు జరుగుతోందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కేసులో వాస్తవాలు తెలుసుకోవడానికి శాస్త్రీయ పద్ధతి అయిన పీఎంఈ (పోస్ట్ మార్టం ఎగ్జామినేషన్) తుది నివేదిక కీలకం అవుతుందని, ఆ నివేదిక వచ్చేవరకు ఎలాంటి ముందస్తు నిర్ధారణకు రావద్దని ఎస్పీ సూచించారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ఎవరూ కూడా అధైర్యపడకుండా, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటామని, కేసు దర్యాప్తు విషయంలో శాఖ పరమైన సాధ్యమైన అన్ని విధాలా సహకారం అందించడానికి తాము అందుబాటులో ఉంటామని కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ వ్యక్తిగతంగా హామీ ఇచ్చారు. జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, వికారాబాద్ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, వికారాబాద్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భయ పెట్టిస్తున్న బస్సు ప్రయాణం..!

**-మొన్న చేవెళ్లలో బస్సు లారీ డీ**

**-నిన్న కరణ్ కోట్ సమీపంలోని సాగర్ రోడ్డులో సేమ్ ఘటన**





**తాండూరు నవంబర్ 4 ప్రజా జ్యోతి:–** ప్రయాణికులను భయపెడుతున్న బస్సు ప్రయాణం మన సోమవారం రోజు రంగారెడ్డి జిల్లా చేవెళ్ల వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 20 మందికి పైగా మరణించారు. మరికొంతమందికి తీవ్ర గాయాలైన ఘటన ప్రయాణికులను భయాందోళనకు గురిచేస్తుంది. సుదూర ప్రయాణం చేయాలంటే బస్సు ప్రయాణం సేఫ్ అన్న దానికి భిన్నంగా మారిందని చెప్పాలి. ఇది ఇలా ఉండగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఆర్టీసీ బస్సు తాండూర్ నుండి కరన్ కోట్ గ్రామం మీదుగా సాగర్ సిమెంటు కర్మాకారం రోడ్డులో ఎదురెదురుగా వస్తున్న లారీ బస్సు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో డ్రైవర్ కు స్వల్ప గాయాలతో బయటపడినట్లు చెప్పారు. దీంతో ప్రయాణికులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. రాష్ట్రం వేరైనా ప్రయాణం మాత్రం బస్సు కావడంతో రెండు ఘటనలు మరలా రిపీట్ చేసినట్లు అయిందనే చెప్పాలి. బస్సు డ్రైవర్లకు సరైన అవగాహన లేకపోవడమా ఇరుకైన రోడ్ల అనేదానిపై రోడ్డు రవాణా సంస్థ అధికారులతో పాటు పోలీసులు సైతం నిఘా పెట్టాలని కోరుతున్నారు ప్రజలు.

# మృతి చెందిన కుటుంబాలనిపరామర్శించిన మాజీ పైలెట్ రోహిత్ రెడ్డి

## - వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలి







**యాలాల్ నవంబర్ 4 ప్రజా జ్యోతి**చేవెళ్ల వద్ద నిన్న మీర్జాగూడ గేట్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేపైలట్ రోహిత్ రెడ్డి ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను పరామర్శించిన్న.అనంతరం యాలల మండల కేంద్రంలోని చేవెళ్ల లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన లక్ష్మీనారాయణపూర్ అఖిల రెడ్డి హాజీపూర్ లో చిన్నారులను పరామర్శించారు పేర్కంపల్లి ఎల్లయ్య గౌడ్ కుటుంబ సభ్యులనువారి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను కలుసుకుని,వారి పరామర్శించి వారి కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు..ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు బాధ్యత వాయించాలని కాంగ్రెస్ పార్టీ వహించాలని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి నిర్లక్ష్య వలనే ఈ ప్రమాదం జరిగిందని అలాగే కమిషన్ల కోసం హైవే రోడ్డు పనులు నిలిపివేశారని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మా నగరం తోపాటు పట్టణం నుండ పల్లెల వరకు ప్రతి గ్రామంలో రోడ్లు సుందరంగా నిర్మించిన టిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ఏదో వంక చెప్పి రోడ్ పనులు నిర్మించకుండా కేసులు ఉన్నాయంటూ వంకతో రోడ్డు పనులు ఆపేయడం జరిగింది. వెంటనే రోడ్డు పనులు ప్రారంభించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే మొదలు పెట్టాలని కోరారు.. ఆ కుటుంబాల బాధ చూసి మనసు కలచి వేసింది. ప్రాణాలు కోల్పోయిన వారికి ఆత్మశాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు దేవుడు ధైర్యం ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి చెన్నారం మాజీ సర్పంచ్ శివకుమార్ రాగాపూర్ మాజీ సర్పంచ్ వెంకటయ్య లక్ష్మాపూర్ శేఖర్ రెడ్డి హాజీపూర్ రవికుమార్ టిఆర్ఎస్ మాజీ సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు

# బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన తారబాయ్ కుటుంబ సభ్యులకు నగదు సహాయం

**- రూ.7 లక్షల చెక్కుతో పాటు లక్ష రూపాయల నగదు**

**- ఇంటికి వెళ్లి అందించిన స్పీకర్ ప్రసాద్ కుమార్**



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 04(ప్రజా జ్యోతి):** మీర్జా గూడ బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వికారాబాద్ జిల్లా మున్సిపల్ పరిధిలో ఉన్న దన్నారం తాండ శ్రీ రామ్ నగర్ కాలనీకి చెందిన తారాబాయ్ ఇంటిని మంగళవారము తెలంగాణా రాష్ట్ర శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి సందర్శించారు. తారాబాయికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున ప్రకటించిన ఏడు లక్షల రూపాయల నష్టపరిహారంతో పాటుగా తన స్వంతంగా లక్ష రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ. నిన్నటి బస్సు ప్రమాదం దురదృష్టకరం, చనిపోయిన మనిషిని తీసుకురాలేం, ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి అండగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం 7 లక్షల రూపాయల నష్టపరిహారం ప్రకటించిందన్నారు. మంగళవారం ఆ మొత్తానికి సంబంధించిన చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. అదేవిధంగా తన వంతు సహాయంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించానన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుదీర్ ,ఆర్ డి ఓ వాసు చంద్ర ,తహసిల్దార్ లక్ష్మీనారాయణ ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# ఓవైపు కార్యదర్శి మరోవైపు గ్రామ పాలన అధికారి.పని తీరులో వీళ్లకు లేరు మరొక్కరు సాటి,





**ధారూర్ నవంబర్ 4( ప్రజా జ్యోతి )** గత 23 నెలలుగా గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఒక్క రూపాయి నిధులు రాకున్నా గ్రామ పంచాయతీలో సఫాయి కార్మికుల సహాయం తీసుకొని పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్,గ్రామంలో ఎక్కడ సమస్యలు ఉన్న అప్పో సప్పో చేసి ప్రజా సమస్యలను పరిష్కరించడంలో మండలంలోనే ముందంజలో ఉన్నారని ప్రజలు అంటున్నారు.చిన్నపాటి వర్షం పడ్డ కోట్ పల్లి అలుగు ఉదృత్వంగా ప్రవహిస్తుంది.ఉదృత్వంగా ప్రవహిస్తుండడంతో నాగసముందర్ గ్రామానికి రావాలంటే మండల కేంద్రం నుండి అదనంగా 40 కిలోమీటర్ల దూరం నుండి గ్రావానికి రావాల్సి ఉంటుంది.నాగసముందర్ గ్రామాని పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్,ప్రతిరోజు గ్రామానికి వచ్చి ప్రజలలో ఉంటూ ప్రజలకు సేవలు అంది ంచడంలో ఈయనకు లేరు మండలంలో మరొకరు సాటి అని గ్రామ ప్రజలు అంటున్నారు.అలాగే ఇటీవలే గ్రామ పాలన అధికారిగా నాగసముందర్ గ్రామానికి నియమితులైన సయ్యద్ సమీర్,ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజల ఉన్న భూ సమస్యలను అలాగే రెవెన్యూ పరంగా ఎలాంటి సమస్యలు ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయంలో లోనే ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నారు.నాగసముందర్ గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ కార్యదర్శి ,గ్రామ పాలన అధికారి పనితీరును మెచ్చుకొని వారిని అభినందిస్తున్నారు,గ్రామానికి ఇద్దరు యువ అధికారులు ప్రజా సమస్యలను ఎప్పటికి అప్పుడు పరిష్కరించడంలో సహాయం చేయడంతో ప్రజలు వీరి పని తీరు చూస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ధారూర్ మండలంలో భారీ వర్షం.పొంగిపోర్లిన వరద,





**ధారూర్ నవంబర్ 04(ప్రజా జ్యోతి)** ధారూర్ మండలంలో మంగళవారం భారీ వం-ర్షం కురిసింది. ఈనేపథ్యంలో కోట్ పల్లి ప్రాజెక్ట్ అలుగు వద్ద వరద నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. నాగసమందర్ ధారూర్ వెళ్లే రహదారిపై వరద నీరు పొంగిపొర్లుతుంది. దీంతో నాగసమందర్,కోట్ పల్లి,ధారూర్ ఇతర గ్రామాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీవర్షాలు కురిసిన ప్రతీసారి ఈమార్గంలో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు తీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నారు. సంబంధి, త అధికారులు స్పందించి హై లెవెల్ వంతెన నిర్మించాలని స్థానికులు కోరుకుంటున్నారు. కోట్ పల్లీ ప్రాజెక్ట్ అలుగు వరద ఉదృత్వంగా ప్రవహిస్తుండడంతో సాహసం చేసి ప్రతిరోజు గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్, గ్రామ పాలన అధికారి సయ్యద్ సమీర్ వరద నీరును లెక్కచేయకుండా స్థానికుల సహాయం తీసుకుని గ్రామానికి వస్తున్నారు. ఈ యువ అధికారుల సేవలకు గ్రామ ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి 25100 రూపాయలు విరాళంగా అందజేసిన ఎస్పీ శ్రీకాంత్



**బషీరాబాద్ నవంబర్ 04ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలో నూతనంగానిర్మిస్తున్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పదేవాలయానికి(మెయిన్ డోర్స్)తలుపుల గూరించి ఎస్పీ రాములు కుమారుడు ఎస్పి శ్రీకాంత్ గురుస్వామి మంగళవారం రోజు 2,51,000 రూపాయల ు,ఆలయ కమిటీచైర్మన్ సాయిలుగౌడ్ గురుస్వామికి అందజేయడంజరి గింది,ఈ సంద ర్భ ంలోఆలయ కమిటీ వారు మాట్లాడుతూ ఎస్పీ శ్రీకాంత్ అయ్యప్పస్వామి దీవెనలు, ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోర ుకుంటున్నాం . ఈకార్యక్రమంలో అయ్యప్ప భక్తులు మాజీకౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి బళేశ ్వర్ జైపాల్ రెడ్డి సునీల్ ప్రసాద్ శ్రీనివాస్ నర్సింలు గౌడ్ ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## మోమిన్ పేట్ ఎంపీడీవో సృజన సాహిత్యకు పీఆర్టీయూ సంఘం స్వాగతం



**మోమిన్ పేట్ నవంబర్ 4 ప్రజా జ్యోతి** మోమిన్ పేట్ మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల అభివృద్ధి అధికారి సృజన సాహిత్య ని మోమిన్ పేట్ సంఘం తరపున ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లేశం , గెజిటెడ్ హెడ్మాస్టర్ మల్లారెడ్డి , సంఘ అధ్యక్షులు పి. అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి దండు రమేష్, ఉపాధ్యాయులు రాందాస్, సి. ఆర్. పి. శ్రీనివాస్, ఐ. ఇ. ఆర్. పీ. మోహన్ తదితరులు పాల్గొన్నారు. సంఘ నాయకులు ఎంపీడీవో సృజన సాహిత్య కి పూలగుచ్ఛం అందించి, మండల అభివృద్ధి కార్యక్రమాలలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

# ట్రాఫిక్ నియమాలు అందరూ పాటించాలి..

**- అన్ ఆథరైజ్డ్ పార్కింగ్ చేసిన వాహనాలను సీజ్ చేయబడును**

**- త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరం**

**- పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి**





**పరిగి, నవంబర్ 04 (ప్రజాజ్యోతి) :** పరిగి మండల పరిధిలో ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియాలను మంగళవారం పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి, అలాగే పరిగి ఎస్సై మోహన్ కృష్ణ సందర్శించారు. ఇందులో భాగంగా రంగాపూర్ గ్రామ ప్రజలతో కలిసి వారికి ట్రాఫిక్ తోపాటు రోడ్ సేఫ్టీ గురించి అవగాహన కల్పించారు. ఈ అవేర్నెస్ లో భాగంగా ప్రజలకు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రాంగ్ రూట్లో వెళ్ళరాదని అదేవిధంగా హెల్మెట్ ధరించి బైక్ నడపాలని, సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, నెంబర్ ప్లేట్ తప్పకుండా వుండాలని తెలిపారు. దీనితో పాటు అన్ ఆథరైజ్డ్ పార్కింగ్ చేయకూడదని, ఓవర్ స్పీడ్ నడపకూడదని, త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరమని తెలిపారు. జంక్షన్ వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే పరిగి నుండి నస్కల్ వెళ్లే దారిలో తాసిల్దార్ కార్యాలయం, సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద అన్ ఆథరైజ్డ్ పార్కింగ్ చేసిన వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియమాలు అందరూ పాటించాలి అని సూచించారు.

# టేకులపల్లి గ్రామం ఆదర్శ గ్రామంగా మారేందుకు శాసన సభాపతి చొరవ

**మోమిన్ పేట్ నవంబర్ 4 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండలంలోని టేకులపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా (మోడల్ విలేజ్)లిగా తీర్చిదిద్దే దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా గ్రామంలో ఉన్న కరెంట్ సమస్యలు, విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడటానికి శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ చొరవతో విద్యుత్ శాఖ అధికారులు డి ఈ సంజీవి , సత్యనారాయణరెడ్డి ఏ ఈ వెంకటేష్ ,సిబ్బంది గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డీఈ, ఏడీ, లైన్‌మెన్ బృందం గ్రామంలోని విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, పోల్ కనెక్షన్లు మొదలైన అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామ ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కె. మహేందర్ చారి, గ్రామ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, భాస్కర్ (ఎంపీటీసీ), మాజీ సర్పంచ్ పరమయ్య, వెంకటేశం, నరేందర్ గౌడ్, సిరాజ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ సందర్భంగా శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం మరిన్ని శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరుకున్నారు.



# పత్తి విక్రయించడానికి వచ్చే రైతుల కు ఇబ్బందులు కలగకుండా చేయాలి

**- తేమ శాతం 14 వరకు ఉండే విధంగా వెసులుబాటు కల్పించాలి**

**- పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**



**వికారాబాద్ ప్రతినిధి నవంబర్ 04(ప్రజా జ్యోతి):** పత్తి విక్రయించడానికి వచ్చే రైతులను మిల్లుల యాజమాన్యం, సీసీఐ అధికారులు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దని, అకాల వర్షం కారణంగా, ప్రస్తుత తేమ 8శాతం నుండి 14 శాతం వరకు ఉండే విధంగా సి సి ఐ వారు వెసులుబాటు కల్పించాలని తెలంగాణా రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారము అయ్యప్ప కాటన్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రం తో పాటు మార్కెట్ యార్డు లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రములను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని... నాణ్యత పేరిట తిరస్కరించకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. పత్తి రైతులకు ఇబ్బంది కలగొద్దు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా, తేమ శాతం వంటి కారణాలతో వారి పత్తిని కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి కాకుండా తగువిధంగా చర్యలు తీసుకోవాలని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాన్ని, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ, సిసిఐ అధికారులకు తెలిపారు. 2025-26 సంవత్సరానికి పత్తి కనీస మద్దతు ధర రూ. 8,110 గా నిర్ణయించడము జరిగినదని,జిల్లా వ్యాప్తముగా మొత్తం 2,46,131 ఎకరాలలో పత్తి సాగు చేయడము జరిగిందని, సుమారు 2,46,725 మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి అంచనా వేయడము జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా 50 వేల మంది రైతులు పత్తి ని సాగు చేస్తున్నారని, వికారాబాద్ జిల్లా లో మొత్తం (14) పత్తి మిల్లుల ద్వారా మొత్తం (14) సి సి ఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడము జరుగుతుందన్నారు. తేమ శాతము 8శాతము నుండి 12శాతము గా ఉంటే మద్దతు ధర రూ. 8,110 నుండి 7,785 వరకు లభించునని తెలిపారు. కేంద్రప్రభుత్వము స్లాట్ బుకింగ్ విదానము ( కపాస్ కిసాన్ యాప్) ద్వారా పత్తి కొనుగోలు చేయుటకు నిర్ణయించడము జరిగినది. దీని ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము, అన్ని జిల్లాల యందు రైతులకు అవగాహన కొరకై ఎ ఇ ఓ లు, వ్యవసాయ అధికారుల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించాలని, అన్ని గ్రామాల యందు కరపత్రాల ద్వారా మీడియా ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ స్లాట్ బుకింగ్ విదానములో ప్రస్తుతము ఎకరాకు 11 క్వింటాల్ల పత్తి ని విక్రయించే వెసులుబాటు ఉండేది. కానీ కేంద్రప్రభుత్వము తేది. 06. 11. 2025 నుండి ఎకరాకు 7 క్వింటాల్ల పత్తి ని మాత్రమే విక్రయించడానికి నిర్ణయము తీసుకున్నదని తెలిపారు. ప్రస్తుతము ఇప్పటివరకు 566 రైతుల నుండి 1055. 88 ఎం టి ఎస్ పత్తిని కొనుగోలు చేయడము జరిగినదని తెలిపారు. అనంతరము క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ జిల్లా మున్సిపల్ పరిదిలో 34 వార్డులకు సంబంధించి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సి ఎం రిలీఫ్ ఫండ్ కు సంబంధించి చెక్కుల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగా నాయక్, ఆర్ డి ఓ వాసు చంద్ర,మార్కెటింగ్ అధికారి సారంగపాణి , వ్యవసాయ అధికారి రాజారత్నం, తహసిల్దారు లక్ష్మి నారాయణ, డి సి సి బి డైరెక్టర్ కిషన్ నాయక్, మిల్లు యజమాని వెంకటేశ్వర్ రెడ్డి, ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.